క్లుప్తంగా

విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

జూలపల్లి: మండలంలోని కాచాపూర్ వద్ద నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శనివారం భూమిపూజ చేశారు. డిప్యూటీ సీఎంతో పాటు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీ గడ్డం వంశీ, ధర్మపురి ఎమ్మెల్యే, విప్ లక్ష్మన్‌కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌కు స్థానిక నాయకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మాజీ జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మన్ డిప్యూటీ సీఎంను సన్మానించారు. అనంతరం విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పెద్దపల్లికి తరలివెళ్లారు. కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష, పీఏసీఎస్ చైర్మన్ వేణుగోపాలరావు, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు నర్సింహయాదవ్, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు దండె వెంకటేశం, సీనియర్ నాయకులు గండు సంజీవ్, బొజ్జ శ్రీనివాస్, ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు అందజేత



కుట్టుమిషన్లు అందజేస్తున్న రామకృష్ణారెడ్డి

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లికి చెందిన ఇరుగురాళ్ల శ్రీజ, రజితకు కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కుట్టు మిషన్లను లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి అందజేశారు. ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సభ్యులు అనవేన లక్ష్మీరాజం, బండ సాయిశంకర్, జబ్బార్‌ఖాన్ పాల్గొన్నారు.

సీపీఐకి తాళ్లపెల్లి లక్ష్మణ్‌కు సంబంధం లేదు

సుల్తానాబాద్: సీపీఐకి తాళ్లపల్లి లక్ష్మణ్‌కు ఎలాంటి సంబంధం లేదని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తాండ్ర సదానందం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీపీఐ పేరుతో గ్రామాల్లో రాష్ట్ర నాయకుడినని చెప్పుకొని తిరుగుతున్నారని, నిర్మాణ పరంగా పార్టీకి సంబంధం లేదని, ఎలాంటి బాధ్యతలు లేవన్నారు. ఏదైనా గ్రామాల్లో ఆయా కార్యక్రమాల్లో తాళ్లపల్లి లక్ష్మణ్ పాల్గొంటే నిర్మాణపరంగా పార్టీకి ఎలాంటి సంబంధం ఉండదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్, మండల కార్యదర్శి మల్లారెడ్డి స్పష్టం చేశారు. లక్ష్మణ్‌ను వివరణ కోరగా సీపీఐ అనుబంధ సంఘమైన డీహెచ్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పని చేస్తున్నానని పేర్కొన్నారు.

సీతారాం ఏచూరి మృతి తీరని లోటు



నివాళి అర్పిస్తున్న సీఐటీయూ నాయకులు

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఐటీయూ నాయకులు కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు, నాయకులు అంజయ్య, మధునయ్య, గట్టయ్య, లక్ష్మణ్, రాజయ్య, కొమురయ్య, మహేశ్, రామస్వామి, లక్ష్మనర్సు పాల్గొన్నారు.

గోశాల సందర్శించిన విద్యార్థులు



సుల్తానాబాద్: మండల కేంద్రంలోని గోశాలను ఐపీఎస్ విద్యార్థులు శనివారం సందర్శించారు. విద్యార్థులు వెంట తీసుకొచ్చిన అరటి పండ్లు, పచ్చిగడ్డి ఆవులకు మేతగా వేశారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతి ప్రదానం

పెద్దపల్లిరూరల్: వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శనివారం ట్రినిటి డిగ్రీ కాలేజీలో బహుమతి ప్రదానం చేశారు. కాళోజీ జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పుస్తకాల వైపు దృష్టిసారించాలని రాష్ట్ర రచయితల వేదిక నాయకులు రవీందర్, వెంకటేశ్, బుర్ర తిరుపతి అన్నారు. విజేతలుగా నిలిచిన అక్షయ, రమ్య, మనూషకు బహుమతులు అందజేశారు.

చెగ్యాం గ్రామస్తులకు పరిహారం ఇప్పించా

- ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్
- రూ.18 కోట్ల విలువైన చెక్కులు పంపిణీ



ముంపు బాధితులకు చెక్కు అందజేస్తున్న డిప్యూటీ సీఎం, మంత్రి, విప్, ఎమ్మెల్సీ, ఎంపీ

ధర్మారం: ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణంలో ముంపునకు గురైన చెగ్యాం గ్రామస్తులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, ఈ విషయంలో తాను జోక్యం చేసుకుని రూ.18 కోట్ల పరిహారం మంజూరు చేయించానని ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చినమాట ప్రకారంగా ఆర్నెల్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా 126 మంది బాధితులకు చెక్కులు అందించానని పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ధర్మారం, వెల్గటూర్, గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం శనివారం జరిగింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ హాజరయ్యారు. ధర్మారం మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్ ఆధ్వర్యంలో మంత్రులను డైరెక్టర్లు, నాయకులు గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో 126 మంది చెగ్యాం గ్రామస్తులకు డిప్యూటీ సీఎం, మంత్రి చెక్కులు అందించారు. అనంతరం విప్ మాట్లాడుతూ ధర్మారంలో ఐటీఐ లేదా పాలిటెక్నిక్, బొమ్మారెడ్డిపల్లి–కొత్తపల్లి కెనాల్ మిగులు పనులకు, నిధులు మంజూరు చేయాలని కోరారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సోగాల తిరుపతి, బ్లాక్ –2 అధ్యక్షుడు కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు అరుణశ్రీ, శ్యాంప్రసాద్‌లాల్, ఆర్డీవో గంగయ్య, డీసీపీ చేతన తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించలేదు



రోడ్డు నాసిరకంగా ఉందని చూపిస్తున్న గ్రామస్తులు

జూలపల్లి: మండలంలోని అబ్బాపూర్‌లో పెద్దమ్మ ఆలయం నుంచి సమ్మక్క–సారలమ్మ గద్దెల వరకు వేసిన తారురోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించలేదని గ్రామస్తులు శనివారం సైడ్ బర్మ్స్ పనులను అడ్డుకున్నారు. 2023లో సీఆర్ఆర్ గ్రాంటు రూ.కోటితో రోడ్డును అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ మంజూరు చేసి భూమిపూజ చేశారు. ఎన్నికలు రావడంతో పనులను మూడు నెలల క్రితం ప్రారంభించి కిలోమీటరు రోడ్డును పూర్తి చేశారు. ఈ రోడ్డుకు రైతువేదిక, సమ్మక్క–సారలమ్మ జాతర, ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు అబ్బాపూర్ రైతులకు చెందిన వ్యవసాయ భూములు ఇదే ప్రాంతంలో ఉన్నాయి. రోడ్డును రైతువేదిక వరకు వేయాల్సిన గుత్తేదారు వంద మీటర్లు తగ్గించారని సమ్మక్క జాతర కమిటీ సభ్యులు ఆరోపించారర. ఆదరాబాదరగా వేసిన రోడ్డు నాణ్యత లేక చేతులతో తీస్తేనే తారు వస్తోందని, పీఆర్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. అధికారులు స్పందించి రోడ్డును పునర్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జాతర కమిటీ సభ్యులు పసునూటి శ్రీనివాస్, గాండ్ల చంద్రయ్య, గొడిసెల ధర్మయ్య, బొడిగె మల్లేశం, గాండ్ల మోహన్, కత్తెర్ల వెంకటి, మాజీ ఎంపీటీసీ బీరయ్య, రాజమల్లు ఉన్నారు.

అడిషనల్ సీఎంవో డాక్టర్ కిరణ్‌రాజ్‌కు సన్మానం



సన్మానిస్తున్న సంఘం నాయకులు

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్.కిరణ్‌రాజ్‌కుమార్ అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైస రాజేశ్, కాంపెల్లి సతీశ్, కలువల రాజేశం, సిద్దార్థ ఉన్నారు.

మెడికల్ చెకప్ పేరుతో వేధింపులు నిలిపివేయాలి

గోదావరిఖని: ఆర్జీ–1 ఏరియాలో కాంట్రాక్టు కార్మికులను మెడికల్ చెకప్ పేరుతో వేధించే పద్ధతి మానుకోవాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ప్లకార్డులతో శనివారం ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు కడారి సునీల్, తోకల రమేశ్, మద్దెల శ్రీనివాస్, శనిగల శ్రీనివాస్, అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్ పాల్గొన్నారు.



రామగిరి: సెంటనరీకాలనీలో..



గోదావరిఖనిటౌన్: గణపయ్యకు 108 నైవేద్యాలు



ముత్తారం: ఓడెడ్‌లో..



పెద్దపల్లిరూరల్: రంగంపల్లిలో సహస్రదీపాలంకరణ

పూజలందుకో.. వినాయకా

గణపతి నవరాత్రి వేడుకల్లో భాగంగా జిల్లావ్యాప్తంగా వినాయక మండపాల వద్ద శనివారం కుంకుమ పూజలు చేశారు. – సాక్షి నెట్‌వర్క్



సుల్తానాబాద్: శివాలయం వీధిలో..



ఎలిగేడు: ధూళికట్టలో కుంకుమపూజలు

అప్రెంటిస్‌షిప్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

రామగిరి: సింగరేణిలోని 11 ఏరియాల్లో ఐటీఐ శిక్షణ పొందిన సింగరేణి ఉద్యోగుల పిల్లలు, మాజీ ఉద్యోగుల పిల్లలు, ప్రాజెక్టు ప్రభావిత, పునరావాస గ్రామాల యువత నుంచి అప్రెంటిస్‌షిప్ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు ఎస్.సుధాకర్‌రావు, కె.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐ అభ్యర్థులు సింగరేణి సంస్థలో నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ వెబ్ పోర్టల్‌లో ముందుగా తమ వివరాలను పొందుపర్చాలన్నారు. అప్రెంటిస్‌షిప్ శిక్షణ పొందేందుకు ఆసక్తి ఉన్న అర్హులైన అభ్యర్థులు ప్రభుత్వ వెబ్ పోర్టల్‌లో తమ పేర్లు నమోదు చేసుకున్న తర్వాత, కంపెనీ వెబ్ పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని లేకపోతే దరఖాస్తులు తిరస్కరించబడతాయన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను 24వ తేదీలోపు ఏరియాలోని ఎంవీటీసీ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

ఫ్రెషర్స్ డే వేడుకలు



ధర్మారం: మండల కేంద్రంలో సాధన జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలు ఆకట్టుకున్నాయి. అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ కుమార్ బహుమతి అందించారు.

సంక్షిప్త వార్తలు

● గణేశ్ నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన

గోదావరిఖని: గోదావరిఖనిలో 16న జరగనున్న సామూహిక వినాయక నిమజ్జనం ఏర్పాట్లను రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ శనివారం రాత్రి పరిశీలించారు. చౌరస్తాకు చేరుకున్న వినాయకులకు స్వాగతం పలికి వెంటనే గోదావరి నదికి పంపించేలా చూడాలని అధికారులకు సూచించారు.

● స్థలం ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

జూలపల్లి: మండలంలోని తెలుకుంటలో ఎన్నో ఏళ్లుగా సమాధుల కోసం కేటాయించారు. ఆ స్థలాన్ని చదును చేసి సాగు చేసేందుకు సిద్ధం చేసిన వ్యక్తిపై అధికారులు చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సొల్లు శ్యాం, మాజీ ఉప సర్పంచ్ బొప్పరి నర్సింగం కోరారు. తెలుకుంటలోని స్థలాన్ని శనివారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుకుంట ప్రభుత్వ పాఠశాల దగ్గర 1393 సర్వే నెంబర్‌లో దాదాపు 20 గుంటలు ఆక్రమించి చదును చేసిన చీమలపేటకు చెందిన తొంటి బీరయ్యపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుని స్థలాన్ని కాపాడాలని కోరారు. నేవూరి మల్లేశం, నల్లాల శ్యాం, పిల్లి భూమయ్య, పంజాల తిరుపతి, వీరేశం, మహేందర్ ఉన్నారు.

● సభ్యత్వ నమోదుపై సమావేశం

పాలకుర్తి: మండలంలోని కుక్కలగూడుర్ గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదుపై పోలింగ్‌బూత్ అధ్యక్షుడు, సభ్యత్వ ఇన్‌చార్జిలతో శనివారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా సభ్యత్వ ప్రముఖ్ క్యాతం వెంకటరమణ హాజరై మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీకి రామగుండం నియోజకవర్గంలో 45వేలకు పైబడి ఓట్లు వచ్చాయని, వీరిలో దాదాపు 40వేల మందిని పార్టీ సభ్యులుగా చేర్పేలా కృషి చేయాలని కోరారు. ఆన్‌లైన్ విధానంలో సభ్యత్వ నమోదు విధానం గురించి వివరించారు. రామయ్య, రాయమల్లు, శ్రీనివాస్, సత్తయ్య, హరీశ్, అంజి, శంకరయ్య పాల్గొన్నారు.

● రోడ్‌షోకు తరలిన కాంగ్రెస్ నాయకులు

సుల్తానాబాద్: జిల్లా కేంద్రంలోని జెండా వద్ద నిర్వహించే డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క రోడ్‌షో కార్యక్రమానికి హాజరైన కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమత, కౌన్సిలర్లు రఫీక్, రాజయ్య, రాజు, సునీత ఉన్నారు.

● ఉప ముఖ్యమంత్రి సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

ఓదెల: మండలంలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పెద్దపల్లిలో జరిగిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సభకు శనివారం తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, పొత్కపల్లి సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవిగౌడ్, నాయకులు కనిరెడ్డి మహేందర్‌రెడ్డి, చొప్పరి రాజయ్య ఉన్నారు.

● సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

ఎలిగేడు: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పెద్దపల్లి జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలతోపాటు జిల్లా కేంద్రంలో జరిగిన సభకు ఎలిగేడు మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుగ్యాల సంతోష్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

● యువకుడి బైండోవర్

కమాన్‌పూర్: మండలంలోని నాగారం గ్రామానికి చెందిన అక్కపాక మహేశ్ అనే వ్యక్తిని శనివారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు కమాన్‌పూర్ ఎస్సై కొట్టె ప్రసాద్ తెలిపారు. మహేశ్ తాగిన మైకంలో తరచూ 100కు కాల్ చేస్తూ పోలీసులను ఇబ్బంది పెడుతూ గ్రామంలో న్యూసెన్స్ చేస్తుండడంతో బైండోవర్ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

● ఎయిడ్స్‌పై అప్రమత్తత అవసరం

గోదావరిఖనిటౌన్: ఎయిడ్స్ వ్యాధిపై అప్రమత్తత అవసరమని, ప్రాణాంతక వ్యాధి అయినప్పటికీ వైద్యుల సూచన మేరకు ఏఆర్‌టీ మందులు వాడి రుగ్మతలను నయం చేసుకోవచ్చని గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఐసీటీసీ కౌన్సిలర్ కట్కూరి శంకర్ అన్నారు. స్థానిక మార్కండేయ కాలనీలోని గాంధీ డిగ్రీ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన ఎయిడ్స్ నియంత్రణ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

● అసభ్యంగా ప్రవర్తించిన టీచర్లను కఠినంగా శిక్షించాలి

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని తారుపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాగమల్ల సురేశ్ డిమాండ్ చేశాడు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కీచక ఉపాధ్యాయులను తప్పించేందుకు యూనియన్ నాయకులు ప్రయత్నం చేస్తున్నారని, ప్రభుత్వం తాత్సారం చేస్తే ధర్నా చేపడుతామని పేర్కొన్నారు.

● హిందూ ఐక్యవేదిక నాయకుల అరెస్టు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలో వైద్యుడు రాజేశ్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ శనివారం హిందూ ఐక్యవేదిక బంద్ పిలుపు ఇవ్వడంతో ఆయా నాయకులను శనివారం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వైద్యుడిపై దాడికి పాల్పడ్డ వారందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నాయకులు పర్వతాలు, సంపత్‌రావు, రాజ్‌గోపాల్, రాజం మహంత కృష్ణ, శ్రీకాంత్, సాయికుమార్, శంకర్, రాజ్‌కుమార్, సతీశ్, సాగర్ డిమాండ్ చేశారు.

● మోడల్ స్కూల్ టీచర్ల బదిలీ సంబరాలు

కాల్వశ్రీరాంపూర్: పదేళ్లుగా ఎదురుచూస్తున్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడటంతో శనివారం మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. బదిలీ ఉత్తర్వులతో మల్యాల మోడల్ స్కూల్ నుంచి 12మంది టీచర్లు బదిలీపై వెళ్లగా 13మంది టీచర్లు బదిలీపై మల్యాల మోడల్ స్కూల్లో బాధ్యతలు స్వీకరించారు. పీఆర్‌టీయూ సంఘం నాయకులు అశోక్, హరికృష్ణ, సునీత, శాదూల్, సుజాత, నారాయణ, సుమలత, కిరణ్, సందీప్, ప్రసాద్, చంద్రమోహన్, పోచయ్య, రమేశ్ పాల్గొన్నారు.



కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం చుట్టూ పిచ్చిమొక్కలు, చెట్లు పెరిగాయి. చెట్ల నుంచి పీహెచ్‌సీ లోపలికి పాములు, ఇతర క్రిమికీటకాలు లోపకి వస్తాయని సిబ్బందితో పాటు పీహెచ్‌సీకి వచ్చే రోగులు భయపడుతున్నారు. శుభ్రం చేయాలని స్థానికులు, హాస్పిటల్‌కు వచ్చే రోగులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మా ఫోన్ నంబర్ : 94403 81258

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

సింగరేణి వార్తలు

భద్రతతో కూడిన ఉత్పత్తి సాధించాలి



మాట్లాడుతున్న జీఎం ఎస్.సుధాకర్‌రావు

రామగిరి: నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి, బొగ్గు రవాణా చేయడానికి భద్రతతో కూడిన ఉత్పత్తి సాధించాలని ఆర్జీ–3 జీఎం ఎస్.సుధాకర్‌రావు సూచించారు. జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో డివిజన్‌లోని సంబంధిత అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓసీపీ–1, 2 ఉపరితల గనుల ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, ఓబీ లక్ష్యాల అంశాలపై చర్చించారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనకు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఉపరితల గనుల్లో వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రతలు తప్పకుండా పాటించాలని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కోల్ మినిస్ట్రీ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 16 నుంచి 30 వరకు, అక్టోబర్ 2 నుంచి 31 వరకు స్వచ్ఛత స్పెయిల్ క్యాంపెయిన్‌ను సింగరేణివ్యాప్తంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. డివిజన్‌లో విధివిధానాలకు సంబంధించి అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టు అధికారి ఎన్.రాధాకృష్ణ, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర్ బాబు, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఎస్‌వోటూ జీఎం రఘుపతి, వివిధ గనుల అధికారులు, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

జీఎం కార్యాలయంలో గణపతికి ప్రత్యేక పూజలు



పూజల్లో జీఎం లలిత్‌కుమార్, అధికారులు

గోదావరిఖని: గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని జీఎం కార్యలయంలో కొలువైన గణపతికి ఆర్జీ–1 జీఎం డి.లలిత్‌కుమార్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు అనిత, సేఫ్టీ జీఎం గుప్తా, క్వాలిటీ జీఎం కేవీరావు, ఏఐటీయూసీ నాయకులు ఆరెల్లి పోషం, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, అధికారులు దాసరి వెంకటేశ్వర్‌రావు, చంద్రశేఖర్, నాగేశ్వర్‌రావు, చిలక శ్రీనివాస్, ఆంజనేయప్రసాద్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మారుపేర్ల కార్మికుల డిపెండెంట్లకు ఉద్యోగాలివ్వాలి



వినతిపత్రం అందజేస్తున్న డిపెండెంట్లు

గోదావరిఖని: సింగరేణిలోని మారుపేర్ల కార్మికుల డిపెండెంట్లకు వన్‌టైం సెటిల్‌మెంట్ కింద అందరికీ ఉద్యోగాలివ్వాలని సీఐటీయూ నాయకులు మెండె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం మారుపేర్ల డిపెండెంట్లు సీఐటీయూ కార్యాలయంలో నాయకులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ 20న నిర్వహించనున్న డిపెండెంట్ల ధర్నాకు సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు ఆయన పేర్కొన్నారు. మారుపేర్ల సమస్య పరిష్కరిస్తామని రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం హామీ ఇచ్చారు కానీ ఇప్పటికీ పరిష్కారం కాకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం, యజమాన్యం మారుపేర్ల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నాయకులు ఆసరి మహేశ్, ఎస్‌కే గౌస్ పాల్గొన్నారు.

ఆర్జీ–2 ఏరియాలో సీఎంపీఎఫ్ చిట్టీల పంపిణీ



చిట్టీలు అందజేస్తున్న జీఎం సూర్యనారాయణ

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–2 ఏరియాలో శనివారం సీఎంపీఎఫ్ చిట్టీలను జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ అందజేశారు. కోల్‌మైన్ ప్రావిడెండ్ ఫండ్ నిల్వల వివరాలతో కూడిన పత్రాలను అందజేసినట్లు జీఎం వెల్లడించారు. ఏఐటీయూసీ నాయకులు జీగురు రవీందర్, ఇన్‌చార్జి ఎస్‌వోటూ జీఎం ఎస్.సంతోష్‌కుమార్, పర్సనల్ డీజీఎం ఎస్.అనిల్‌కుమార్, డీవైపీఎం వంశీధర్ పాల్గొన్నారు.

వర్క్‌షాప్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గోదావరిఖని: ఆర్జీ–2 ఏరియా వర్క్‌షాప్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ నాయకులు కోరారు. వర్క్‌షాప్ డీజీఎం ఎర్రన్నను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు కొత్త సత్యనారాయణరెడ్డి, నాయకులు నాచగోని దశరథంగౌడ్, సైదులు, అనుమ రాయమల్లు, రవీందర్‌గౌడ్, వంగ సురేశ్ గౌడ్ పాల్గొన్నారు.

గుంపులలో అన్నదానం

ఓదెల: మండలంలో కొలువైన విఘ్నేశ్వరుని విగ్రహాల ముందు అన్నదానం కార్యక్రమాలు జరిగాయి. శనివారం మండలంలోని ఓదెల, కొలనూర్, పొత్కపల్లి, గుంపుల గ్రామాల్లో వినాయక విగ్రహ మండపాల వద్ద అన్నదానం చేశారు.

గీతకార్మిక సంఘం ఎన్నిక

ముత్తారం: మండలంలోని పారుపల్లి గీత కార్మిక సంఘం అధ్యక్షుడు బోడ లక్ష్మణ్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. శనివారం గ్రామంలో గీతకార్మికుల కులపెద్దల సమక్షంలో ఈ ఎన్నికలు జరిగాయి. రత్నాకర్, సంతోష్, అనిల్‌గౌడ్, సమ్మయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.